Dr.LAKIREDDY HANIMIREDDY
GOVERNMENT DEGREE COLLEGE, MYLAVARAM

# CAMPUS HERALD

## THE COLLEGE NEWSLETTER

Volume: II Edition: 1 February 2022

## AT A GLANCE

**Bharatha Ratna, Latha Mangeshkar condolence meeting**

**DRC Meeting – Krishna District**

**Oneday Workshop on LED Bulbs**

**Commerce Guest Lecture**

**College Annual Day**

తెలుగు మాతృ బాషా దినోవత్సవ వేడుకులు

**Distributing the Certificates to the NSS volunteers**

**Graduation Ceremony**

**Awareness Programme on APPGSET**

**Extension of the College building**

**National Science Day**

## THUS SAID THE PRINCIPAL .....



Dr. ILLA RAVI

I am extremely happy to note that March 2022 was quite eventful, filled with joy, work and success. I am especially proud that our Staff and Students Participated in so many activities like College Annual Day, Graduation Ceremony,DRC Meeting – Krishna District and National Science Day.

Another proud moment for is that our college received four ISO Certifications for quality educational service, Energy Conservation practices, Green Initiatives and Hygiene practices.

I solicit the same levels of enthusiasm and vibrant participation from you in the campus life to make it worthy of remembering for the rest of your life!

Go ahead and celebrate your campus life!

Principal- Dr.Illa Ravi

Dear Student Friends,

We earnestly appreciate your vibrant Participation in various activities on the campus. I am very happy to inform you that from next edition of CAMPUS HERALD, we are going to publish student response to activities/ Programs conducted by the college. Your feedback on programmes is welcome and let us thanks our Principal for this interactive initiate.



Smt.B.Subhashini, Lecturer in English

# 1.Bharatha Ratna, Latha Mangeshkar condolence meeting

A condolence meeting was conducted in the College on the sudden demise of a great singer and the recipient of Bharatha Ratna, Latha Mangeshkar. All the students, teaching and nonteaching staff members have attended this meeting








## గాయనీ లతా మంగేష్కర్‌కు ఘన నివాళి

### -పుష్పాంజలి ఘటించిన ఎల్ హెచ్ ఆర్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు

మైలవరం ఫిబ్రవరి 07 (వార్తాప్రభ) : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాయనీ, రాజ్యసభ సభ్యులు, భారతరత్న లత మంగేష్కర్ కు సోమవారం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారా వు మాట్లాడతూ లతా మంగేష్కర్ ఎంపీగా చేసిన రోజుల్లో ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనాన్ని ఆమె భారత సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగించారని కొనియాడారు. అలాగే భారతదేశ కీర్తి ప్రతిష్టలను వివిధ దేశాల కు చాటి చెప్పారని వెల్లడించారు.



## లతా మంగేష్కర్‌కు ఘన నివాళి

మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాయని, భారతరత్న లతా మంగేష్కర్‌కు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సోమవారం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గాయని లతా మంగేష్కర్ భారత దేశానికి చేసిన సేవలు, గాయనిగా ప్రపంచ దేశాలలో మన దేశానికి తీసుకొచ్చిన గుర్తింపును కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ రంగారావు మాట్లాడుతూ ఎంపీగా చేసిన రోజుల్లో భారత సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఆమె సంపాదన మొతం ఉపయోగించారన్నారు.

సాక్షి Tue, 08 February 2022
https://epaper.sakshi.com

## గాన కోకిల కు ఘన నివాళి

మైలవరం, ఫిబ్రవరి **7, శ్రీ విజయ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గాయని రాజ్యసభ సభ్యులు భారతరత్న లత మంగేష్కర్ కు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు.



ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు మాట్లాడతూ ఆమె ఎంపీ గా చేసిన రోజుల్లో భారత సాంస్కృతిక కార్యక్రమాలకు తన జీతం మొత్తం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కు ఉపయోగించారని, అదేవిధంగా దేశ కీర్తి ప్రతిష్టలను వివిధ దేశాలకు వ్యాప్తి చెందేలా కృషి చేశారని కొనియాడారు.



# 2. DRC Meeting – Krishna District

District Resource Committee meeting was held at Dr. Lakireddy Hanimireddy Govt. Degree College, Mylavaram. All the principals of Krishna District Govt. Degree Colleges have attended this meeting. RJD Sri Krishna has addressed the principals through online. Later all the principals have visited the science labs, computer labs, gardens etc in the college.









**అభివృద్ధికి తగిన నిర్ణయాలు**

మైలవరం: కళాశాలల్లో విద్యార్థుల అభివృద్ధికి తగిన నిర్ణయాలు తీసుకోవాలని జోన్–2 ఆర్‌జేడీ సీహెచ్ కృష్ణ తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా రిసోర్స్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. కృష్ణా జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఆర్‌జేడీ కృష్ణ ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించారు. కృష్ణా జిల్లాలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సమర్థవంతంగా నడుపుతున్నారని, ప్రిన్సిపాల్స్ అందరినీ అభినందించారు. ముఖ్యంగా విద్యార్థుల సమస్యల గురించి చర్చించి, వారి అభివృద్ధికి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్స్ అందరూ కళాశాలల్లోని డిజిటల్ లైబ్రరీ ఇన్నోవేషన్ హబ్, జేకేసీ ల్యాబ్, బొటానికల్ గార్డెన్, కంప్యూటర్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, కళాశాల క్యాంపస్ పరిశీలించారు. అన్ని వసతులు బాగున్నాయని తెలిపారు.

సాక్షి Wed, 09 February 2022 https://epaper.sakshi.com

# Oneday Workshop on LED Bulbs

Department of Computer Science, JKC and Rural Innovation Centre jointly organised One Day Workshop on use of Technology and how to make LED Bulbs. S V Techno Crafts representatives have shown the preparation of Bulbs practically. Principal, Dr. Illa Ravi, Vice-Principal, Dr. Venkatadri and students have attended this workshop.







## సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలి



బల్బులు తయారీపై శిక్షణ ఇస్తున్న నాగేంద్ర ప్రసాద్

మైలవరం: కళాశాలలో నిర్వహించే ప్రయోగాత్మక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూరల్ ఇన్నోవేషన్ సెంటర్, జేకేసీ, కంప్యూటర్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ బల్బులు తయారీపై బుధవారం ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఎస్వీ టెక్నో క్రాఫ్ట్స్ ప్రతినిధి నాగేంద్ర ప్రసాద్, రవి ప్రసాద్ విద్యార్థులకు ఎల్ఈడీ బల్బులు తయారీపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎస్. వెంకటాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 10 February 2022
https://epaper.sakshi.com/c/66147384

ఈనాడు 10.02.2022

## ఎల్ఈడీ బల్బుల తయారీపై అవగాహన



ఎల్ఈడీ బల్బుల తయారీని వివరిస్తున్న వరప్రసాద్

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎల్ఈడీ బల్బుల తయారీపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. రూరల్ ఇన్నోవేషన్, జేకేసీ, కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్ఈడీ బల్బుల ప్రాధాన్యతను ఎస్వీ టెక్నో క్రాఫ్ట్స్ నిర్వాహకుడు వరప్రసాద్ వివరించారు. విద్యార్థులతో ప్రయోగాత్మకంగా బల్బులు తయారు చేయించారు. స్వయం ఉపాధికి అవకాశమున్న మార్గాలపై విద్యార్థులు దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపల్ ఇళ్లా రవి పేర్కొన్నారు. ఉప ప్రిన్సిపల్ పాండురంగారావు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు ఎన్.వెంకటాద్రి పాల్గొన్నారు.

# 3. Commerce Guest Lecture







Department of Commerce has organised a Guest Lecture on Different types of Tax Payments allotted by Central Government in the Budget and the changes in the GST by Dr. Raghunatha Reddy, principal of Kaikaluri Govt. Degree College. Principal, Dr. Illa Ravi, Vice-principal P. Ranga Rao and members of the Commerce departmet have attended thi lecture.



**పన్నుల రేట్లపై అవగాహన అవసరం**

**మైలవరం:** కేంద్రం ప్రకటించిన వివిధ పన్నుల రేట్లపై కామర్స్ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రఘునాథరెడ్డి తెలిపారు. మైలవరంలోని డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమానికి డాక్టర్ రఘునాథ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన వివిధ పన్నుల రేట్ల గూర్చి విద్యార్థులకు వివరించారు. జీఎస్టీలో వచ్చిన మార్పును వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి, వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, కామర్స్ విభాగాధిపతి ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 11 February 2022 https://epaper.sakshi.

## 4. College Annual Day

14th College Annual Day was celebrated in Dr. LHR Govt. Degree College, Mylavaram on 15-2-2022. Dr. Lakireddy Hanimireddy, founder of the College was the chief guest. He spoke about how he has established the College in 2008 and also inspired the students by saying that every student will get first class in Education where as only one can get victory in Politics and Sports. Later he distributed prizes for the winners. Principal, Dr. Illa Ravi, teaching and non-teaching staff members and students have attended













విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లకిరెడ్డి హానిమిరెడ్డి

## ఘనంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

**ప్రజాశక్తి, మైలవరం :** లకిరెడ్డి హానిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల 14వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవాసాభారతీయులు డాక్టర్ లకిరెడ్డి హానిమిరెడ్డి మాట్లాడుతూ విదార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్లా రవి, ఎల్‌బీఆర్‌సీఈ కళాశాల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి Wed, 16 February 2022
epaper.prajasakti.com/c/66273468


## డా. లకిరెడ్డి హానిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 14వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు

**మైలవరం, ఫిబ్రవరి 15, శ్రీ విజయ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి హానిమి రెడ్డి ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఈ 14వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కళాశాల దాత డాక్టర్ లకిరెడ్డి హానిమిరెడ్డి , L. జయప్రకాశ్ రెడ్డి ఎల్ బి ఆర్ సి ఈ చైర్మన్ మరియు G. శ్రీనివాసరెడ్డి LBRCE ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోకో, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షార్ట్ పుట్, కార్బ్స్ మొదలగు ఆటలలో విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎస్సే రైటింగ్, ఎలాకేషన్ మరియు దంబ్ చరడ్స్ లలో కూడా విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది.డాక్టర్ లకిరెడ్డి హానిమిరెడ్డి చేతులు మీదగా ఓవర్ అల్ బెస్ట్ స్టూడెంట్ అవార్డును దివ్య శర్మ III BZC కు అందచేశారు. హానిమిరెడ్డి మాట్లాడుతూ 2008 సంవత్సరం లో కళాశాల స్థాపనకు దారి తీసిన పరిస్థితులను వివరించారు. రాజకీయాలలో క్రీడలలో గెలుపు ఒకరి సొంతం అవుతుంది. అదే



చదువులో అయితే ప్రతి ఒక్కరూ మొదటి తరగతిలో పాస్ అవ్వచ్చు అన్నారు. అనేక పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం అందుకు నిదర్శనమన్నారు. నేటి విజేతల లో అధికులు ఆడపిల్లల ఉండడం ఆనందదాయకమని అన్నారు. 2023 సంవత్సరం కళాశాల వార్షికోత్సవం నాటికి మగపిల్లలు చదువులలో ఆడపిల్లల తో పోటీ పడాలని సూచించారు.కళశాలలో సౌకర్యాలు కల్పించడంలో తాను వెనుకంజ వేయని అభయమిచ్చారు.ప్రతి సెమిస్టర్ ఎగ్జామ్స్ లో అత్యఅధిక మార్కులు సంపాదించిన మొదటి, రెండు స్థానల వారికీ కళాశాల ప్రిన్సిపాల్ Dr. ఇళ్ల రవి చేతులు మీద మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు, కల్చరల్ కోఆర్డినేటర్ %ణతీ. వీ%. దేవానందా కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


ఈనాడు dt: 16.02.2022


## కష్టపడితే విజయం తథ్యం



బహుమతులు సాధించిన విద్యార్థులతో దాత హనిమిరెడ్డి, ప్రిన్సిపల్ ఇళ్లా రవి

**మైలవరం, న్యూస్‌టుడే:** ప్రతి విద్యార్థి కష్టాన్ని ఇష్టపడితే విజయం సాధించవచ్చని ప్రవాస భారతీయుడు లకిరెడ్డి హనిమిరెడ్డి (ఎల్ హెచ్‌ఆర్) పేర్కొన్నారు. స్థానిక ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 14వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ.. మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలలో కావాల్సిన మేరకు సదుపాయాలు కల్పించటానికి తాను వెనుకాడనని హామీ ఇచ్చారు. వచ్చే వార్షికోత్సవానికి చదువుల్లో విద్యార్థులో పోటీపడాలని కోరారు. సెమిష్టర్ ఫలితాల్లో ప్రథమ, రెండో స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఇళ్లా రవితో కలిసి మెడల్స్ అందజేశారు. పలు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఓవరాల్ ఉత్తమ విద్యార్థి అవార్డును తృతీయ బీఎస్సీ విద్యార్థిని దివ్యశర్మకు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎల్బీఆర్‌సీఈ గౌరవ ఛైర్మన్ జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఉప ప్రిన్సిపల్ పాండురంగారావు, దేవానందకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 5.తెలుగు మాతృ బాషా దినోవత్సవ వేడుకలు

An International Mother Language Day was celebrated by the Department of Telugu along with the students and Staff members. Dr. Devanand Kumar, lecturer in Telugu said that Kothari Commission report made 'Three Language Formula' a policy, so that every student can study in mother tongue. Principal, Dr. Illa Ravi said that every language is like a key to open the treasure of wealth.









# భాష తలుపు తెరిస్తే భావ సంపద కనిపిస్తుంది



**మాతృ భాషా దినోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవి**



**ఇబ్రహీంపట్నం: తెలుగుతల్లి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వసంతకుమారి, దివ్యాంగులు**

**మైలవరం:** ప్రతి భాషా ఒక తాళపుచెవి వంటిదని, ఆ తాళంతో తలుపు తెరిస్తే విశాల భావ సంపద సాక్షాత్కరిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక భాష నశించడం అంత తేలిక కాదన్నారు. తెలుగు శాఖాధిపతి మెండా దేవానంద్ కుమార్ మాట్లాడుతూ కొఠారి కమీషన్ త్రిభాషా సూత్రాన్ని అమలులోకి తీసుకువచ్చి మాతృ భాష, జాతీయ భాష, అంతర్జాతీయ భాషలు హైస్కూల్ స్థాయిలో అభ్యసించేలా చేసిందన్నారు. కార్యక్రమంలో ఆంగ్ల భాషా అధ్యాపకురాలు సుభాషిణి పాల్గొన్నారు. స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఎన్ఆర్ఐ హైస్కూల్‌లోమాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు.

**ఇబ్రహీంపట్నంలో..**

**ఇబ్రహీంపట్నం:** స్థానిక అన్నమ్మ దివ్యాంగులు సేవాసంస్థలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు, మానవహక్కుల కమిషన్ యాంటీ క్రైమ్ మహిళా విభాగం చైర్మన్ దాసరి వసంతకుమారి తెలుగుతల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సాక్షి Tue, 22 February 2022
https://epaper.sakshi.com/c/66393226

# ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలు

**మైలవరం, ఫిబ్రవరి 21, శ్రీ విజయ న్యూస్ :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమం ఘనంగా



నిర్వహించినట్లు తెలుగు శాఖాధిపతి డా. మెండా దేవానంద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇళ్ల రవి పాల్గొన్నారు. ప్రతి భాష ఒక తాళపుచెవి వంటిదన్నారు. ఆ తాళంతో తలుపు తెరిస్తే విశాలభావ సంపద సాక్షాత్కరిస్తుంది అన్నారు . ఒక భాష నశించడం అంత తేలికైన పని కాదని, ప్రతి భాష పరాయి భాష పదాలను చేర్చుకున్నప్పుడే మనుగడ సాగిస్తున్నారు. దేవానంద్ కుమార్ మాట్లాడుతూ కొఠారి కమిషన్ త్రిభాషా సూత్రాన్ని అమలులోకి తీసుకు వచ్చి మాతృభాష, జాతీయ



భాష, అంతర్జాతీయ భాషలు హైస్కూల్ స్థాయిలో అభ్యసించేలా చేసిందన్నారు. బలమైన భాషలు బలహీనమైన భాష సంరక్షణ కోసమే ఈ మాతృభాష దినోత్సవం జరుపుకోవాలని యునెస్కో ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు సుభాషిని ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 6. Distributing the Certificates to the NSS volunteers

Dr. Lakireddy Hanimireddy, founder of the College has inspired the students by distributing the Certificates to the NSS volunteers those who participated in the NSS camp at Velvadam Village. Principal, Dr. Illa Ravi said that behind every successful event in the College there are capable students. Sri. V. Ram Bhupal Reddy, CPDC member has also participated in this programme.





# CAMPUS HEARLD

**Dr. LAKIREDDY HANIMIREDDY**
**Govt. Degree College, Mylavaram**




## ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

**మైలవరం:** కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని ప్రవాసాంధ్రులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వెల్వడం గ్రామంలో ప్రత్యేక శిబిరం ద్వారా చేసిన సేవలు కొనియాడుతూ డాక్టర్ హనిమిరెడ్డి వలంటీర్లకు మంగళవారం సర్టిఫెకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం విజయం వెనుక విద్యార్థుల ప్రతిభ ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ సభ్యులు వై.రామ్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**నేడు డిగ్రీ కళాశాలలో పట్టాల ప్రదానోత్సవం**

మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు బుధవారం పట్టాలు అందజేయనున్నట్లు కళాశాల ప్రిన్సి



**సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో డాక్టర్ హనిమిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి**

పాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో జరిగే పట్టాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే.బీ. చంద్రశేఖర్, విశిష్ట అతిథిగా డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

సాక్షి Wed, 23 February 2022
https://epaper.sakshi.com/c/66412782

## వెల్వడం గ్రామం లో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవ శిబిరం

**మైలవరం, ఫిబ్రవరి 22, శ్రీ విజయ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి హానిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెల్వడం గ్రామం లో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవ శిబిరం నందు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వారు చేసిన



సేవను కొనియాడతు కళాశాలదాత , విద్యా ప్రదాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి చేతుల మీదగా ఎన్ ఎస్ ఎస్ సర్టిఫికెట్స్ విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అంతేకాకుండా మెగా జాబ్ మేళా మరియు లహరి యూత్ ఫెస్టివల్ లో సేవలందించిన వాలంటీర్స్ కు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని సూచించారు. తన పరిధిలోని ప్రతి విద్యార్థి కూడా సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్నా ప్రతి కార్యక్రమం అద్భుతం స్థాయిలో జరగడానికి కారణం విద్యార్థిని విద్యార్థులదే ముఖ్య పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి పి డి సి సభ్యులు %%.రాంభూపాల్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. బుధవారం నాడు కళశాలలో 2019-20, 2020-21 డిగ్రీ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రధాన కార్యక్రమం జరుగుతుందని . ఈ కార్యక్రమానికి కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె బి చంద్రశేఖర్ మరియు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి అతిధులుగా పాల్గొంటారని ప్రిన్సిపాల్ డా. ఇళ్ల రవి పేర్కొన్నారు.

## 7. Graduation Ceremony

Dr. Lakireddy Hanimireddy Govt. Degree College, Mylavaram has celebrated a grand event of Graduation Ceremony on 23rd February 2022 in the College campus. Students those who completed degree in 2019-20 have received their certificates by the Vice-Chancellor of Krishna University, Prof. K. B. Chandra Sekhar and the founder of the College, Dr. L. Hanimireddy. Principal, Dr. Illa Ravi staff and students have made this programme a grand success.





ఈనాడు

## విద్యతోనే సమాజంలో గౌరవం

Dt: 24.02.2022

**మైలవరం, న్యూస్‌టుడే:** విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి(వీసీ) కేబీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు పట్టాల ప్రదానోత్సవాన్ని(గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించారు. 2019-20, 2020-21 సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల నిర్మాణ దాత హనిమిరెడ్డితో కలిసి పట్టాలను అందజేశారు. దాత హనిమిరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఇంకా కావాల్సిన అదనపు తరగతి గదులు, ఆడిటోరియం, ఇతర అన్ని రకాల సౌకర్యాలను తన సొంత నిధులతో సమకూర్చుతానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ ఇళ్ల రవి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పట్టాలు సాధించిన విద్యార్థులతో దాత హనిమిరెడ్డి, వీసీ కేబీ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ రవి తదితరులు

## సమాజాభివృద్ధికి విద్య ఎంతో అవసరం



డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులతో వైస్ చాన్సలర్ చంద్రశేఖర్, డాక్టర్ హనిమిరెడ్డి, ఇళ్ల రవి

**మైలవరం:** సమాజాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమైనదని, ఆ విద్యతో అన్ని సాధించవచ్చని కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే బీ చంద్రశేఖర్ తెలిపారు. మైలవరంలోని డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2019–20, 2020–21 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ చాన్సలర్ చంద్రశేఖర్, డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి విద్యార్థులకు పట్టాలు అందజేశారు. వైస్ చాన్సలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలనే గౌరవం లభిస్తుందన్నారు. కళాశాల భవణ నిర్మాత, విద్యా ప్రదాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి మాట్లాడుతూ కళాశాల మరింతగా అభివృద్ధి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. అవసరమైన తరగతి గదులు, ఆడిటోరియమ్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ వైస్ చాన్సలర్ ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంతమైన మైలవరంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న కళాశాల విద్యాకమిషనర్ పోల భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ఒక నివేదిక రూపంలో వైస్ చాన్సలర్ చంద్రశేఖర్, డాక్టర్ హనిమిరెడ్డిలకు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
Thu, 24 February 2022
https://epaper.sakshi.com/c/66432262

## Awareness Programme on APPGSET

Department of Commerce has arranged an awareness programme on how to prepare for the APPGSET and ISET examinations by Post Graduate students to our students. Principal, Dr. Illa Ravi said that students will get good jobs only through higher education. All the staff members of the Commerce department have attended this programme.





ఈనాడు Date :25.02.2022



అవగాహన కల్పిస్తున్న సీనియర్ విద్యార్థులు

**మైలవరం, న్యూస్‌టుడే:** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఏపీ పీజీసెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ పూర్తి

### పీజీసెట్‌పై అవగాహన

చేసిన, పీజీ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి పాటించాల్సిన నియమాలను వివరించారు. ప్రిన్సిపాల్ ఇళ్లా రవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఉన్నత చదువుల్లో రాణిస్తేనే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, జి.నారాయణరావు, గెస్ట్ ఫ్యాకల్టీ శ్యాంసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## National Webinar

Dr.V. Phani Kumar, lecturer in Chemistry arranged an online session for the benefit of the students by attending a National Webinar on Luminescent Nan materials for forensic and security applications organised by SRR&CVR Govt. Degree College, Vijayawada.



Dear Sir/Madam,
Our College 1st & 2nd year MPCS students attended today "National Webinar on Luminescent Nanomaterials for forensic and security applications" on virtual mode conducted by
SRR&CVR GOVT DEGREE COLLEGE(A)
VIJAYAWADA
Department of Physics / Electronics.
Dr.V.Phani Kumar, Lecturer in Chemistry.
11:36 am





Dr.Lakireddy Hanimireddy laid a foundation stone for the **extension of the College building** and the auditorium. He said that he would extend his services for the benefit of the students. Principal, Dr. Illa Ravi, Vice-principal P. Ranga Rao, Dr. V. Phani Kumar and Sri Sambasiva Rao also



**CAMPUS HEARLD**

**Dr. LAKIREDDY HANIMIREDDY**
**Govt. Degree College, Mylavaram**





ఈనాడు date: 27.02.2022

## సౌకర్యాల కల్పనకు ముందడుగు



**పూజ చేస్తున్న దాత హనిమిరెడ్డి**

**మైలవరం, న్యూస్‌టుడే:** కళాశాలలో సౌకర్యాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనకడుగు వేయనని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ దాత హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆయన వితరణతో కళాశాల మూడో అంతస్తు, ఆడిటోరియం నిర్మాణ పనులకు శనివారం ఆయన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం రూ.కోట్లు వెచ్చిస్తానని, విద్యార్థులు చక్కగా చదువుకుంటే అదే తనకిచ్చే బహుమతి అని చెప్పారు. ప్రిన్సిపల్ ఇళ్లా రవి, ఉప ప్రిన్సిపల్ రంగారావు, అధ్యాపకులు ఫణి కుమార్, సాంబశివరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# National Science Day

National Science Day was observed in the College on 28-2-2022. Principal, Dr. Illa Ravi said that students should go for research work by remembering Sir C V Raman, a great Scientist as an inspiration. Dr. J. Ramud, lecturer in Botany, Dr. V. Phani Kumar, lecturer in Chemistry, Sri Sambasiva Rao, lecturer in Zoology and other faculty members have attended this programme.











**విద్యార్థులు పరిశోధనలు చేయాలి**

మైలవరం: సర్ సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు పరిశోధనలు చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఫాకల్టీ డాక్టర్ జే రాముడు, వీ ఫణికుమార్, సాంబశివరావు, నారాయణరావు, హరిబాబు, పాల్గొన్నారు.

సాక్షి
Date: 01.03.2022